RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి214 పేజీలు 04 మంగళవారం20జనవరి2026



# వడ్డీ లేని రుణాలపై కీలక ప్రకటన

**మన సాక్షి గొంతుక డెస్క్** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందిస్తున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన సంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని తెలిపారు. మహిళా సంఘాలలో సభ్యులు కాని అర్హులైన వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి రద్దీ ఏర్పడకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# విమానం ఎక్కడం, దిగడం అంతే..



**మన సాక్షి గొంతుక డెస్క్** పెట్టుబడులు తెస్తామంటూ విమానం ఎక్కడం, దిగడం తప్ప.. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనతో ఒరిగేది ఏమీలేదని.. ఖర్చులు దండగేనని కల్వకుంట్ల కవిత విమర్శించారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడుల ప్రచారం తప్ప రెండేళ్లలో తెలంగాణకు మీరు తెచ్చిందేమిటో చెప్పాలని సోమవారం ఎక్స్ వేదికగా ఆమె సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమ్మిట్ ద్వారా 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.40,232 కోట్లు, 2025లో రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని, అవి ఎక్కడున్నాయని నిలదీశారు.

# సీబీఐ విచారణకు ఆదేశించండి

**మన సాక్షి గొంతుక డెస్క్** కోల్ బ్లాక్ విషయంలో వాటాల పంచాయతీ తేలక రోడ్డు మీద పడ్డారంటూ తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బంధువు కనుసన్నల్లోనే పలు ప్రాజెక్టుల టెండర్లు ఖరారు చేస్తున్నారని ఆరోపించారు. నిజాయితీ, దమ్ముంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని సీఎం రేవంత్ రెడ్డిని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఛాలెంజ్ చేశారు. అన్ని సాక్ష్యాలను సీబీఐకి అందించేందుకు తాను సిద్ధమని హరీష్ రావు అన్నారు



# కుక్కలను హతమార్చడం పరిష్కారం కాదు



**మన సాక్షి గొంతుక డెస్క్** కుక్కల దాడుల్లో చిన్న పిల్లలు చనిపోయిన ఘటనలు తనను తీవ్రంగా కలచివేశాయని రేణు దేశాయ్ అన్నారు. ఒక తల్లిగా ఆ బాధ ఎంత తీవ్రమో తనకు తెలుసని చెప్పారు. అయినప్పటికీ అన్ని కుక్కలను హతమార్చడం పరిష్కారం కాదని స్పష్టం చేశారు. కొద్దిమంది తప్పుల కోసం అన్ని మూగజీవులను శిక్షించడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వాలు అయినా వ్యక్తులు అయినా వీధి కుక్కలను క్రూరంగా చంపే కార్యక్రమాలకు తక్షణమే ముగింపు పలకాలని ఆమె డిమాండ్ చేశారు. భూమిపై జీవించే హక్కు ప్రతి జీవికీ ఉందని స్పష్టం చేశారు. మూగజీవాలపై జరుగుతున్న హింసను అడ్డుకునేందుకు సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందని రేణు దేశాయ్ పిలుపునిచ్చారు.

# భవిష్యత్తులో తక్కువ ఖర్చుతో స్టెమ్సెల్ థెరపీ

**మన సాక్షి గొంతుక డెస్క్** ఒక పెద్ద వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో, మన శరీరానికి ఈ స్టెమ్ సెల్స్ కూడా అంతే ముఖ్యమని తెలిపారు. విత్తనం నుంచి మహా వృక్షం తయారు అయినట్టే, స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలను, అవయవాలను తయారు చేయొచ్చని వివరించారు. మనిషి శరీరంలో ఏదైనా భాగం దెబ్బతిన్నప్పుడు లేదా జబ్బు చేసినప్పుడు, ఆ భాగాన్ని రిపేర్ చేసే అద్భుతమైన శక్తి ఈ కణాలకు ఉంటుందని చెప్పారు. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా నయం చేయగలిగే శక్తి ఈ స్టెమ్ సెల్స్కు ఉందన్నారు.



# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవం..



**మన సాక్షి గొంతుక డెస్క్** బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నితిన్ నబీన్ ను ప్రతిపాదిస్తూ 37 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. వేరెవరూ పోటీకి నిలవలేదు. దీంతో నబీన్ అధ్యక్ష పదవి లాంఛనంగా మారింది. ఒకవేళ ఎవరైనా పోటీకి దిగితే ఎన్నికలు నిర్వహించేందుకు బీజేపీ నిర్ణయించింది.

## చింతల మల్లయ్య మృతి బాధాకరం..



(మన సాక్షి గొంతుక) జనవరి 19,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావుఅశ్వాపురం మండలం కాల్వబజార్ కి చెందిన సీనియర్ తాపీ మేస్త్రి మండలంలో ఉన్న ఎంతో మంది కార్మికులకు ఉపాధి కల్పించి ఎంతోమందిని తాపీ మేస్త్రిలుగా తీర్చిదిద్దిన చింతల మల్లయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందడం బాధాకరమని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్ అన్నారు. సోమవారం ఉదయం వారి నివాసానికి వెళ్లి చింతల మల్లయ్య మృతదేహాన్ని సందర్శించి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి..కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలోసిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు, మొలకాల వెంకన్న, మల్లెం మోహన్, రాయపూడి రాజేష్,ఈనపల్లి పవన్ సాయి, ముద్దుశెట్టి నరసింహారావు, మల్లెబోయిన లింగయ్య, తోట వెంకట నరసయ్య, రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు, మాదాల ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పైరవీలు వద్దు నేరుగా వచ్చి కలవండి జిల్లా ఎస్పీ



మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి (సిజిఆర్) జనవరి19 జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు,నేరుగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్హెచ్ఓలతో ఫోన్లో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని పిలుపునిచ్చారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.



## స్మశాన వాటికలో ఫ్రీజర్ బాక్స్ రిపేరుకు దాత సహాయం

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న స్మశాన వాటికలో ఫ్రీజర్ బాక్స్ రిపేరింగ్ అవసరం ఉన్నసంగతి తెలిసిందే.అట్టి విషయాన్ని బోనకల్ గ్రామపంచాయతీ9వ వార్డు మెంబర్ అయిన జరుపుల లావణ్య--శివకృష్ణ దంపతులు సర్పంచ్ బానోతు జ్యోతి,ఉపసర్పంచ్ బానోత్ కొండ కు తెలియజేయడం జరిగింది.దీనికి స్పందించిన గ్రామపంచాయతీ సర్పంచ్ , ఉప సర్పంచ్ ఫ్రీజర్ బాక్స్ రిపేరింగ్ పనుల బాధ్యతను 9వ వార్డు మెంబర్లైన లావణ్య--శివకృష్ణ దంపతులకు అప్పగించారు.రిపేరింగ్ సమయంలో ఫ్రీజర్ బాక్స్ పై ఉన్న మూత పాడవడంతో బోనకల్ గ్రామానికి చెందిన గోంగూర రమేష్ స్వచ్ఛందంగా ఆ ఫ్రీజర్ బాక్స్ మూతను ఉచితంగా గ్రామపంచాయతీకి అందజేశారు.దీంతో ఫ్రీజర్ బాక్స్ మళ్లీ పనిచేసే విధంగా తయారు చేశారు.ఈ సేవా మనసుకు గాను గ్రామపంచాయతీ సర్పంచ్,ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజలు 9వ వార్డు మెంబర్ జరుపుల లావణ్య--శివకృష్ణ దంపతులను,అలాగే ఉచితంగా సహకారం అందించిన గోంగూర రమేష్ ను అభినందించారు.

# పల్లె పాలనపై పట్టు సాధించాలి



మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి (సిజిఆర్) జనవరి19 జిల్లాలో సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నిరుపేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణం గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి - చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్ లేవార్డులలో ఓటు వేసిన వారిని...ఓటు వేయని వారిని ప్రభుత్వ పథకాల్లో సమాన స్థాయిలో చూడాలి కుల ,మత ,జాతి రాగద్వేశాల కు అతీతంగా పని చేయాలిబాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,కుల నిర్మూలన,మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచ్ లదే కీలక పాత్ర నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..ఈ శిక్షణ కార్యక్రమం పాపన్నపేట,నర్సింగి,మెదక్ ,హవేలీఘనాపూర్ (4 ) మండలం లోని దాదాపు 100 మంది సర్పంచులకు 5 రోజులపాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని,ఈ శిక్షణ కార్యక్రమం లో సర్పంచులు పంచాయతీ చట్టాలపై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు.పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు వంటి,విపత్తుల సమయం లో సర్పంచ్ ల పాత్ర, డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామపంచాయతీ లనిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్?ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, పంచాయతీ రాజ్ చట్టం లోని ప్రతీ అంశాన్ని సర్పంచ్ లు అవగాహన కలిగి ఉండాలన్నారు.విద్య, వైద్యం నిరుపేదల కు అందేలా సర్పంచ్ లు కృషి చేయాలన్నారుమానవత్వ కోణం లో పని చేయాలనీ సూచిస్తు.డిజిటల్ గవర్ననెన్స్ కి దోహద పడాలన్నారు.కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాల పైన కూడా సర్పంచ్ లకు అవగాహన ఉండాలన్నారుగ్రామాల్లోని సర్పంచు లు గ్రూప్ రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నారు.పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృధి చేయాలనీ,నిరుపేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం అవుతుందని,గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణం అని వివరించారు.గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి - చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్ దే అని అన్నారు.వార్డులలో ఓటు వేసిన వారిని...ఓటు వేయని వారిని ప్రభుత్వ పథకాల్లో సమాన స్థాయిలో చూడాలన్నారు.

కుల ,మత ,జాతి రాగద్వేశాలు ఉండొద్దు అని,బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,కుల నిర్మూలన,మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచ్ లదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. వివిధ శాఖల తో సమన్వయం చేసుకొని, రోడ్డు నిర్మాణాలు ఇతర గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పోటీ పడాలన్నారు. గ్రామాల్లో ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తులమీద కావని స్వతంత్రంగా గుర్తులు కేటాయిపు ద్వారా జరగడం గ్రామాల్లో రాజకీయాలు ,గ్రూప్ తగాదాలు లేకుండా చూడడమే అన్నారు చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు.గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి,సామాజిక అభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. గ్రామాల్లో మరుగు దొడ్లు ఉపయోగించాలన్నారు. మరుగు దొడ్లు లేకపోతే కట్టించే ఏర్పాట్లు చేయాలన్నారు.ఎప్పటికప్పుడు చెత్త సేకరణ,పిచ్చి మొక్కల తొలగింపు,వర్షాకాలంలో నీటి నిల్వ తొలగింపు,సీజనల్ అంటూ వ్యాధుల రాకుండా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలన్ని సర్పంచులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్ పి రవీందర్, డి పి వో యాదయ్య, జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్ లు డి ఎల్ పి వో సురేష్, సాయిబాబా, ఎం పి డి ఓ లు చిన్న రెడ్డి, షాజీవోధీన్,తిరుపతి రెడ్డి,మోజామ్, మహిపాల్ రెడ్డి, ముజీబ్, సర్పంచ్లు ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తూప్రాన్ మున్సిపాలిటీ వార్డుల్లో ఘనంగా గులాబీ జెండా ఆవిష్కరణ




మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి ( సిజిఆర్)జనవరి 19 మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులలో బీఆరెస్ పార్టీ వార్డుల వారీ అధ్యక్షుల అధ్వర్యంలో సోమవారం గులాబీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిధులు బిఆరచవతీతీచస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ వంటేరు ప్రతాప్ రెడ్డి,తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులు మాజీ ఎంపీపీల పోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ గౌడ్,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గౌర్రె వెంకట్ రెడ్డి,మండల్ పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు మన్నె శ్రీనివాస్, సలాక రాజేశ్వర శర్మ ,నరేందర్ రేడ్డీ, న్యాయవాదులు నాగరాజ్ హజరయ్యరు.ఈ సందర్భంగా బీఆరెస్ పార్టీ తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి వేణుగోపాల్ రెడ్డి జిల్లా మాజీ ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, బీఆరెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్ మన్నె శ్రీనివాస్,బండ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ...రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలందరూ ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బిఆరచవతీతీచస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.వార్డులోని ప్రతీ కార్యకర్త పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడాలని కోరారు.రాబోయే తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆరెస్ గెలుపు లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బోంది రవీందర్ గౌడ్ తూప్రాన్ మున్సిపాలిటీ బిఆరచవతీతీచస్ పార్టీ అధ్యక్షులు సతీష్ చారి, బండ నాగరాజ్ యాదవ్,మామిండ్ల అనీల్ ,జైపాల్రాథోడ్,కమ్మరిశ్రీధర్,పోతరాజుధన్రాజు,స్వర్గలశ్రీనివాస్,రమేశ్చారి,గంగాధర్సర్పంచులుఆంజనేయులుగౌడ్,శ్రీనివాస్,హరీష్,మరియుబీఆరెస్సీనియ ర్నాయకులువెంకటేష్,గుమ్మడిశ్రీనివాస్,ఎండిషబ్బీర్,ఎండిపక్రుద్దిన్,రఘుపతి,హైమద్,యాసిన్,జాఫర్,ధన్రాజ్,కాశిరెడ్డి,రమేష్చారి,దుర్గారెడ్డి,సత్యలింగం, చిన్నలింగ్మల్లికార్జునగౌడ్,ఆంజనేయులు,వేంకటేశ్మల్లేష్,బాల్రాజ్,పర్సనర్సింలు,ప్రవీణ్,సుదాకర్ ,బిక్షపతి,పట్లూరి శ్రీనివాస్ రెడ్డి,శ్రీహరీ, తాటి లచ్చల్ , సోహెల్ బాయ్, షబ్బీర్ , అంజాగౌడ్,చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్,ఉపేందర్, హరీష్,బాలేశ్,పసుల నారాయణ,బిక్షపతి,గణేష్ రెడ్డి,రామచంద్రం,తిరుపతి, చింతల దశరథ కిష్టారెడ్డి,వెంకట్రాంరేడ్డీసిద్దిరాం రెడ్డి,వెంకట్ చారి,బిక్షపతీ , రమేష్, హైమద్ భాయ్, తుమ్మల మల్లేష్, పసుల జానీ, అరవింద్,ఫారుక్,ప్రావీణ్ , బీఅరచవతీతీచస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి: ఎస్సై రాజు

**మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి19**కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని బిచ్కుంద ఎస్సై రాజు అన్నారు. సోమవారం బిచ్కుంద మండలంలోని దడ్గి చౌరస్తాలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత విషయాలు రోడ్డు సేఫ్టీ తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటిస్తామని విద్యార్థులు అధ్యాపకులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులుకు ఏస్ ఏ కాంపిటీషన్ పరిక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం...

**(మన సాక్షి గొంతుక) జనవరి 19,పినపాక ప్రతినిధి.గద్దల నాగేశ్వరరావు.** డా!! వై.యస్.రాజశేఖర్ రెడ్డి చూపిన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా "రైతన్నలకు" చేయూతగా సబ్సిడీతో అందిస్తున్న లివ్యవసాయ పనిముట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై, సుమారు 28బిలక్షల పైచిలుకు వ్యయంతోకూడిన వ్యవసాయ యాంత్రీకరణ యంత్రాలనురైతు పనిముట్లను సంబంధిత వ్యవసాయ అధికారులు,ప్రజాప్రతినిధులసమన్వయంతో అర్హులైన "రైతన్నలకు" అందజేసిన పినపాక నియోజకవర్గశాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.



## మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు తీరని అన్యాయం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 19 హైదరాబాద్** త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విచార వ్యక్తం చేశారు.

బీసీ కార్యాలయం బీసీ భవన్ లో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకులైన జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ తో కలిసి పాత్రికేయలతో మాట్లాడుతూ

కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాట ఇచ్చి ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కేవలం 17 శాతం మాత్రమే కేటాయించగా... బీసీల చైతన్య వల్ల బీసీ ఉద్యమాల ఫలితం వల్ల రాష్ట్రంలో 50% స్థానాలు బీసీలు గెలుచుకోగలిగారని తమ పార్టీ తరఫున 42 శాతం బీసీలకు స్థానాలు కేటాయిస్తామని చెప్పి కూడా కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని, మళ్లీ ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించకుండా మళ్లీ బీసీలను మోసం చేసిందని మున్సిపాలిటీలో సగం స్థానాలను బీసీలకు కేటాయించాల్సి ఉండగా నాలుగోవంతు స్థానాలు కూడా దక్కలేదని ఇది చైతన్యవంతమైన బీసీలు గమనంలో ఉంచుకోవాలని ఆయన కోరారు రాష్ట్రవ్యాప్తగా 121 మున్సిపాలిటీలోనూ, 2704 కౌన్సిలర్లు మరియు కార్పొరేటర్ లలో బీసీలకు 42 శాతం వాటా దక్కాల్సి ఉండగా కేవలం 31 శాతం మాత్రమే వాటా దక్కిందని దీని వల్ల బీసీలు తీవ్రంగా నష్టపోయారని ఇప్పటికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎస్సీల కంటే ఎస్టీ లకంటే బీసీలే ఎక్కువగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందించాల్సిన బాధ్యత ఉన్న పాలకులే బీసీలను మోసం చేస్తుంటే ఇక ఉపేక్షించేది లేదని బీసీలు మరింత చైతన్యవంతమై ఉద్యమాల బాట పట్టి రాజ్యాధికారం హస్తగతం చేసుకుంటే రాజ్యాధికారం చేతిలో ఉంటే అన్ని రకాల చట్టాలను అమలు చేసుకునే అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు.



## నూతన సర్పంచులకు ఘన సన్మానం

**మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 19**

జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి అపూర్వమైన ఆదరణ లభించింది. మండలానికి చెందిన బిజెపి పార్టీకి ఫౌండర్ గా ఉన్న కృష్ణ పటేల్ రౌత్?వార్, వారి అనుచరులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత రెండు సంవత్సరాలుగా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ చర్యలు తమను ఆకర్షించాయని, అదే కారణంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు నూతన సభ్యులు తెలిపారు. ఈ భారీ చేరికల కార్యక్రమం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ విధానాలు, నాయకత్వంపై పెరిగిన విశ్వాసమే ఈ చేరికలకు ప్రధాన కారణమని నాయకులు స్పష్టం చేశారు.నూతన సర్పంచులకు ఘన సన్మానంఅనంతరం మద్నూర్ మండలం నుంచి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించిన సర్పంచులను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ వారి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..,గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజాప్రతినిధులకి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## అన్నదానానికి రామ భక్తుడి లక్ష విరాళం..

**(మన సాక్షి గొంతుక) జనవరి 19,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావుభద్రాచలం:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో అన్నదానం కోసం రామ భక్తుడు లక్ష 116ల రూపాయలను విరాళంగా అందజేశారు. శ్రీరామచంద్రుడికి పరమ భక్తుడుగా ఉన్న అశ్వాపురం గ్రామానికి చెందిన ఇస్లావత్ నాగ, కమల దంపతులు రామ భక్తుల కు అన్నదానం కోసం లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ సూపర్నెంట్ సాయిబాబా కు అందజేశారు. ఇస్లావత్ నాగ 2006లో సర్పంచ్ గా పనిచేయడమే కాకుండా, హెవీ వాటర్ ప్లాంట్ గౌతమి నగర్ కాలనీ నుంచి ఎంపిటిసి గా పోటీ చేసి గెలుపొందారు. ఆధ్యాత్మిక భావన అధికంగా కలిగిన ఆయన ఆది నుంచి రామ భక్తుడు కావడంతో ఈ విరాళాన్ని ఆలయానికి అందించడం జరిగింది..

## ఘనంగా గులాబీ జెండా ఆవిష్కరణ



**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి ( సిజిఆర్)జనవరి19** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ఆదివారం గులాబీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.బీఆరెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వార్డు కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీఆరెస్ సీనియర్ నాయకులు పోతురాజు రచన ధనరాజ్ మాట్లాడుతూ ..రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలందరూ సమరోత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.మున్సిపాలిటీ మొత్తంలోనే 14వ వార్డును అత్యధిక మెజారిటీతో గెలిపించి,మన సత్తా చాటాలని ఆకాంక్షించారు.వార్డులోని ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడాలని కోరారు.రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండాను తూప్రాన్ గడ్డపై మరోసారి ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆరెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇల్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలి డిప్యూటీ సీఎం



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇల్లు,వ్యవసాయ పంపు సెట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం దేశంలోనే కాదు ప్రపంచంలో ఓ విప్లవాత్మక కార్యక్రమమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సాయంత్రం బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో డిప్యూటీ సీఎం సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్తును గృహ వినియోగదారులు, వ్యవసాయదారులు వాడుకున్నంత వాడుకొని మిగిలినది రాష్ట్ర విద్యుత్ శాఖకు అమ్ముకునేలా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి ఖర్చులు భరిస్తూ ఏర్పాటుచేసిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం ఓ ప్రత్యేకమైనదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టామని కొడంగల్,బోనకల్ మండలాల్లో పూర్తిగా రాష్ట్రంలో మిగిలిన కొన్ని గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టినట్టు తెలిపారు.ఇళ్లపై కప్పుల పైన మాత్రమే కాకుండా వ్యవసాయ పంపుసెట్ల పైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో 1,380 కోట్లు ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తుందని తెలిపారు. బోనకల్లు మండలంలో 22 గ్రామాలకు గాను 306 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో 24 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. సంవత్సరం మొత్తం మీద సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఒక కుటుంబ 14 వేల వరకు ఆదా చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఉత్పత్తి అయిన సోలార్ విద్యుత్తును ఇంటి అవసరాల కోసం వాడుకునేది వాడుకోగా సంవత్సరం మొత్తంగా కనీసం గా 1086 సోలార్ విద్యుత్ యూనిట్ లను యూనిట్ కు 2.57 రూపాయల చొప్పున విద్యుత్ సంస్థలకు విక్రయిస్తే సంవత్సరంలో ఒక కుటుంబానికి కనీసంగా నాలుగు నుంచి ఐదు వేలు మిగులుతుందని వివరించారు.సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ ఆలోచించి అమలులోకి తెచ్చిన పథకం ఇది అని తెలిపారు. మహిళలు ఇళ్లల్లో ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్ ను పొదుపుగా వాడుకొని ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు విక్రయిస్తే పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుంది కరెంటు బిల్లు కట్టాల్సిన పని ఉండదు.ఈ కార్యక్రమంలో ద్వారా మిగిలే డబ్బును పిల్లల చదువులు,కుటుంబ వైద్య అవసరాల కోసం వినియోగించుకొని కుటుంబాలు ఆర్థికంగా బలపడేందుకు మహిళలు కృషి చేయాలని సూచించారు. ఇప్పటివరకు మనం విద్యుత్ సంస్థలకు డబ్బులు చెల్లించాం కానీ ఇకనుంచి విద్యుత్ సంస్థలే ప్రజలకు డబ్బులు చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం వివరించారు.రైతులు వ్యవసాయ పంప్ సెట్ ల పైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి ఖర్చులతో ఈ సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని వివరించారు.సోలార్ విద్యుత్ సంవత్సరం మొత్తం ఉత్పత్తి అవుతుంది వ్యవసాయ పనులు సంవత్సరంలో ఏడు నెలలు మాత్రమే ఉంటాయని కాలువలు ద్వారా నీటి సౌకర్యం అందుతుంది.ఈ సమయాల్లో ఉత్పత్తి అయిన విద్యుత్ ను విద్యుత్ సంస్థలకు విక్రయించి రైతులు ఆదాయం సంపాదించే అవకాశం ఉంటుందని తెలిపారు.రైతులు పంటల ఉత్పత్తి తో పాటు సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా డబ్బులు సంపాదించాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలని డిప్యూటీ సీఎం తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం రైతులు పొలంలో ఒక సోలార్ షెడ్డు వేసుకుంటే విద్యుత్ ఉత్పత్తితో పాటు ఆ షెడ్డులో విశ్రాంతి తీసుకోవచ్చు,గేదెలను కట్టేయవచ్చు,పనిముట్లు దాచుకోవచ్చని తెలిపారు.

మన సాక్షి గొంతుక

మంగళవారం20జనవరి2026

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే

### ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**మన సాక్షి/చొప్పదండి ఆర్.సి ఇంచార్జి,ఎన్, శ్రీనివాస్**తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా చొప్పదండి మండల కేంద్రములోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మహిళా స్వశక్తి సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కులు మరియు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కోటీ మంది మహిళలను కోటిశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళా సంఘాల సోదరీమణులకు వడ్డీలేని రుణాల చెక్కులను మరియు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### సైబరాబాద్ అడ్మిన్ డీసీపీగా బాధ్యతలు

## స్వీకరించిన టి. అన్నపూర్ణ..

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** జనవరి 19 హైదరాబాద్ సైబరాబాద్ అడ్మిన్ డిసిపిగా టి. అన్నపూర్ణ, ఐపీఎస్., సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె సైబరాబాద్ సీపీ ఎం. రమేష్, ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

2007 లో డైరెక్ట్ డీఎస్పీగా ఎంపికైన అన్నపూర్ణ, 2013లో కన్ఫర్డ్ ఐపీఎస్ అయ్యారు. ఇంతకుముందు ఆమె విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీగా, ఇన్చార్జ్ డీఐజీగా సేవలందించారు. వికారాబాద్ ఎస్పీగా కరీంనగర్ అడిషనల్ ఎస్పీగా పీటీసీ వరంగల్లో మంగళగిరి గుంటూరు డీఎస్పీగా, చిత్తూరు అడిషనల్ డీసీపీగా విధులు నిర్వర్తించారు. ఒక మంచి పోలీస్ ఆఫీసర్ గా తనకు చాలా మంచి పేరు ఉంది.




## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితతో టిడబ్ల్యూజేఏ నేతల భేటీ..

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** జనవరి 19 హైదరాబాద్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ టిడబ్ల్యూజేఏ నాయకులు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో జర్నలిజం రంగంలో సవాళ్లు, మీడియా స్వేచ్ఛ, బాధ్యతాయుత జర్నలిజం, ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది. టిడబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వెంకన్న నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ కవితతో సమావేశమై, ప్రజా సమస్యలపై మీడియా బాధ్యతలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ప్రజల గొంతుకగా మీడియా పనిచేయాలని, విలువలతో కూడిన జర్నలిజం సమాజాన్ని ముందుకు నడిపిస్తుందని. జర్నలిస్టుల హక్కులు, ప్రజా సమస్యలపై మీడియా పాత్రను బలోపేతం చేసే దిశగా ఈ భేటీ సార్థకంగా నిలిచిందని టిడబ్ల్యూజేఏ నేతలు తెలిపారు.

# మంగళపర్తి గ్రామంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన విజన్ తెలంగాణ ఫౌండేషన్





**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి ( సిజిఆర్) జనవరి19** వెల్దుర్తి మండల పరిధిలోని మంగల పర్తి గ్రామంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన విజన్ తెలంగాణ ఫౌండేషన్ గ్రామ సర్పంచ్ బాలయ్య గారి సంధ్య రామకృష్ణారావు మాట్లాడుతూ గ్రామ ప్రజల్లో అన్ని రకాల సేవల ముందుంటానన్నారు సర్వేంద్రియా నామ్ నైనం ప్రధానం విజన్ తెలంగాణ తెలంగాణ ఫౌండేషన్ గ్రామ ప్రజలకు ఉచిత సేవలందించడం మీ ఫౌండేషన్కు మేము రుణపడి ఉన్నామన్నారు తక్కువ కాలంలో ఎక్కువ ప్రజల ఆదరణ పొందుతున్న విజన్ తెలంగాణ ఫౌండేషన్ ప్రజలకు సేవ చేయాలన్న మానవత దృక్పథంతో ఉచిత కంటి ఆపరేషన్లు తక్కువ ధరకే నాణ్యమైన కంటి అద్దాలు మా వద్ద లభించును ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కుమ్మరి చిన్న నరసింహులు బ్యాగారి యాదయ్య గద్దె వెంకటేశం చింతల కిష్టయ్య కామ్ గారి యాదగౌడ్ తదితరులు పాల్గొన్నారు



### రెండవ వార్డులో ఒక్కరోజులో రెండు బోర్లు వేసిన మాజీ

## కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: రాజేష్ గౌడ్ గండేటి:** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో ప్రజల నీటి ఎద్దడిని తీర్చడం కోసం సోమవారం తన సొంత నిధులతో బుడగ జంగాల కాలనీలో రెండు బోర్లు వేసి ప్రజలకు నీరు అందించారని మాజీ కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ రెండవ వార్డు పరిధిలో నీటి కోసం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కాలనీ ప్రజల కోసం సొంతంగా బోర్లు వేసి ప్రజలకు తాగునీరు అందించారన్నారు. నూతన బోరును ప్రారంభించడంతో రెండో వార్డు కాలనీ ప్రజలందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలి పారు. వార్డు పరిధిలో మౌలిక సౌకర్యాలకు సంబంధించి ఏ సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకొస్తే శాశ్వత పరి ష్కారం చేసే దిశగా తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లం మల్లేశం, శ్రీనివాస్, పూర్ణ, మధు, నటరాజ్, యాకూబ్, నరేష్, అనిల్, కాలనీకి మహిళలు ఉన్నారు




## ద్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాల పంపిణీ...

**మన సాక్షి గొంతుక /తొర్రూరు జనవరి 19.**తొర్రూరు పట్టణంలోని బిఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా, తొర్రూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల సబ్సిడీ పంపిణీ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి కుటుంబాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, సబ్సిడీలు అందిస్తూ వారి జీవితాల్లో భరోసా కల్పిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొర్రూరు పట్టణానికి చెందిన 114 స్వయం సహాయక సంఘాలకు రూ. 22,30,982/- విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారులైన మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఏ, తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ వక్కాల శ్యాంసుందర్, తాసిల్దార్ జి శ్రీనివాసరావు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మెప్మా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, పెదగాని సోమయ్య, తోరూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ జెనుగు సురేందర్, చాపల బాపురెడ్డి, ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, హనుమాన్ల దేవేందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, రాజేష్ యాదవ్, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### భుజురంపేట్ సర్పంచ్ ఆధ్వర్యంలో

## ఘనంగా గ్రామసభ




**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి 19** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని బుజారంపేట్ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా నిర్వహించిన ఈ గ్రామసభకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో గ్రామంలో ఎలాంటి నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపడతామని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి భాగస్వాములుగా నిలవాలని కోరారు. అలాగే గ్రామపంచాయతీలో పనిచేయుటకు ఇద్దరు వ్యక్తులు అవసరమని సర్పంచ్ తెలిపారు. ఒకరు కారోబార్, మరొకరు వాటర్మెన్ పోస్టులుగా ఉండగా, ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు కనీస అర్హతగా టెన్త్ చదివి ఉండాలని సూచించారు. అర్హులైన గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్ ఉప సర్పంచ్ కౌడిపల్లి గోపాల్, వార్డ్ మెంబర్స్ ఆంజనేయులు, అమృత లక్ష్మయ్య, శ్రీను, సురేష్, వెంకటలక్ష్మి, వైష్ణవి అశోక్, పెంటయ్య,రాములు విజయ చంద్రయ్య, నాయి కోటి లింగం, కర్నె జగన్మోహన్ రెడ్డి, గాజుల శ్రీనివాస్,ఆకుల శేఖర్ విలేజ్ డాక్టర్ రవళి, ఏఎన్ఎం మాధవి, ఆశ వర్కర్స్ శ్యామల, మంజుల, కమల కుమారి, అంగన్వాడీ టీచర్స్ సద్గుణ , లక్ష్మి, సీఏ లలితతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామసభను విజయవంతం చేశారు.



## ప్రజా గొంతుక క్యాలెండర్ ఆవిష్కరించిన కొమ్మూరి...

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** ప్రజా సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకుంటూ నిష్పక్షపాతత్వం, వాస్తవికత, బాధ్యతాయుత జర్నలిజంతో పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న ప్రజా గొంతుక దినపత్రిక సమాజానికి సరైన దిశానిర్దేశం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద ప్రజా గొంతుక దినపత్రిక సీఈఓ, చీఫ్ ఎడిటర్ చింతల మధు కృష్ణ, ప్రజా గొంతుక దినపత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రాంతీయ సమస్యలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువచ్చే బాధ్యతను ప్రజా గొంతుక దినపత్రిక సమర్థంగా నిర్వర్తిస్తోందని కొనియాడారు. వార్తల ప్రదర్శనలో స్పష్టత, సమతుల్యత, నిజాయితీని పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని ప్రశంసించారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభమని పేర్కొన్న ఆయన, ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని అందిస్తూ ప్రజా గొంతుక దినపత్రిక మరింత బలోపేతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోజనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎండి మసూద్, జిల్లా సందీప్, మాసాపేట రవీందర్ రెడ్డి, గుర్రపుబాలరాజు, సర్పంచ్అల్వాలనర్సింగరావు, టిపిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ జంగిటి నరేష్ ,మల్లవరం అరవింద్ రెడ్డి,నిమ్మతి మహేందర్ రెడ్డి, మేడ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ కొండా హరికృష్ణ,పోచన్నపేట కాంటెస్ట్ సర్పంచ్ అభ్యర్థి కొయ్యడి శ్రీనివాస్,సద్దినరసింహారెడ్డి , దత్తరపు నరేష్,సోషల్ మీడియా ఇంచార్జ్ కొక్కలకొండ బాబు, జంగిటి సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.